# తెలంగాణకు హై అలెర్ట్..

మొదటిపేజీ తరువాయి

చూపనున్నట్లు, ప్రత్యేకించి ఏపీతో పాటు.. తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశముందని హెచ్చరించింది. ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశం ఉందని, ఈ రెండు జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసినట్లు ఐఎండీ (IMD) తెలిపింది. అక్కడి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరం లేకుండా బయటకు వెళ్లరాదని సూచించింది. అలాగే, రాష్ట్రంలోని పలు ఇతర జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ కూడా ప్రకటించబడింది. వచ్చే గంటల్లో గాలివానలు, పిడుగులు, భారీవర్షాలు సంభవించే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ హెచ్చరికలు ఉదయం 9 గంటల వరకు కొనసాగుతాయి అని ఐఎండీ తెలిపింది. వర్షాల తీవ్రతను బట్టి, అవసరమైతే మరిన్ని జిల్లాలకు కూడా హెచ్చరికలు జారీ చేసే అవకాశం ఉందని వాతావరణ అధికారులు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, విపత్తు నిర్వహణ శాఖ ఇప్పటికే అన్ని జిల్లాలకు అప్రమత్తత సూచనలు పంపింది. తుఫాన్ కారణంగా రహదారులపై నీటిమునిగే ప్రమాదం ఉండటంతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.



## కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ స్మార్ట్ వార్డు

- **పేషంట్లకు ఏఐ సేవలు**
- **డోజీ హెల్త్ టెక్నాలజీతో నూతన వైద్య సంరక్షణ**

**సికింద్రాబాద్, అక్టోబర్ 28 ( సిద్దిపేట పవర్ ):**

సికింద్రాబాద్ బేగంపేట లోని కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్ లో రోగి భద్రత, సేవా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు డోజీ గ్లోబల్ సంస్థతో కలిసి ఆధునిక స్మార్ట్ వార్డ్స్ ప్రారంభించింది. ఈ కార్యక్రమాన్ని మంగళవారం హాస్పిటల్ సీఓఓ సుధాకర్ జాదవ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..“ఐసియు స్థాయి పర్యవేక్షణను సాధారణ వార్డుల్లోనూ అందించేలా ఏఐ ఆధారిత స్మార్ట్ వార్డ్‌స్‌ను రూపొందించాం. ప్రతి రోగి ఆరోగ్య స్థితిని రియల్ టైమ్‌లో ట్రాక్ చేసి ముందస్తు హెచ్చరికలు ఇవ్వగల సిస్టమ్ ఇది” అన్నారు. హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ సుధేష్ పాటిల్ మాట్లాడుతూ, “రోగి బెడ్ కింద అమర్చిన సెన్సార్ ద్వారా హార్ట్ బీట్, బీపీ, శ్వాస, ఆక్సిజన్ లెవల్స్, ఉష్ణోగ్రత వంటి వివరాలు నిరంతరం రికార్డ్ అవుతాయి. ఏఐ వాటిని విశ్లేషించి పరిస్థితి క్షీణించే ముందే హెచ్చరికలు పంపుతుంది. దీని వల్ల కోడ్ బ్లూ సంఘటనలను గణనీయంగా తగ్గించవచ్చు” అన్నారు. డోజీ సీనియర్ డైరెక్టర్ కౌశల్ పాండ్యా మాట్లాడుతూ, “ప్రస్తుతం ఈ టెక్నాలజీ భారతదేశంతో పాటు అమెరికా, టాంజానియా, యుఏఈ దేశాల్లోని 300కుపైగా ఆస్పత్రుల్లో ఉపయోగిస్తున్నారు. ఇది భవిష్యత్ హెల్త్ కేర్ మౌళిక సదుపాయాలకు దారితీస్తుంది” అన్నారు.





## సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలలో రైతులు పత్తిని విక్రయించాలి

- **మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సముద్రాల హరినాథ్**

**సిద్దిపేట పవర్ గజ్వెల్ ప్రతినిధి :**

సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రలలో పత్తిని విక్రయించాలని ఏఎంసీ డైరెక్టర్లు సముద్రాల హరినాథ్ అన్నారు. జగదేవపూర్ మండలం గొల్లపల్లి శివారులో ఉన్నా శ్రీ రామాంజనేయ పత్తి మిల్లు ప్రొపరేటర్లు జూలకంటి ప్రభాకర్ బుద్ధ బాల్ నారాయణ గార్లపాటి వెంకటేశ్వర్లు జూలకంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రారంభం కార్యక్రమానికి గజ్వెల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సముద్రాల హరినాథ్ మహంకాళీ శ్రీనివాస్ భూరుగుపల్లి కర్ణాకర్ యాదయ్య పాటిమిరా శ్రీనివాస్ గౌడ్ వెల్దండ నర్సింహారెడ్డి నల్ల భాను ప్రియ ఉప్పాల శ్రీనివాస్ బెల్ల నర్సా గౌడ్ హాజరై వారి చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం హయాంలో గతంలో కంటే ధర రూ. 8,110/ రెట్టింపు చేశారని అన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని తేమ 8 శాతం వచ్చే విధంగా తీసుకరావాలని అన్నారు. జగదేవపూర్ మండల రైతులు ఆన్లైన్ లో సెలెక్ట్ చేసుకునేటాప్పుడు గజ్వెల్ 'బీ' అని సెలెక్ట్ చేసుకోవాలని తెలిపారు.జగదేవపూర్ మండలం మూడు జిల్లా బదర్లో ఉన్నందున మండల పొరుగు జిల్లా గ్రామాలు జగదేవపూర్ మండలానికి అందుబాటులో ఉన్న గ్రామాలు జిల్లా కలెక్టర్లు పరిధిని ఆన్లైన్లో తొలగించాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా బార్డర్ను తొలగించడం వల్ల రైతులు అందుబాటులో ఉన్నా మిల్లులలో అమ్ముకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిసిఐ సిపిఓ దుర్గాప్రసాద్ అసిస్టెంట్ సిపిఓ శ్రీధర్ ఏం సి సెక్రెటరీ జాన్ వెస్లీ సూపర్డెంట్ మైపాల్ మాజీ ఎంపిటిసి కేశమైన మహేందర్ గుబ్బ శ్రీనివాస్ రావు భాగమ్మగారి గాల్ రెడ్డి అమర రాము ఎండి పాషా మచ్చ బిక్షపతి రైతు లోలాకర్ రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.





### రైతు నేస్తం కార్యక్రమంలో సందేహాలు నివృత్తి చేసుకున్న రైతులు

**సిద్దిపేట పవర్ గజ్వెల్ ప్రతినిధి :**

జగదేవపూర్ రైతు వేధికలో వ్యవసాయ శాఖ మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేసిన రైతు నేస్తం కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు పాల్గొని పత్తి, మొక్కజొన్న కొనుగోళ్లలో వచ్చే సమస్యలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు తెలియజేశారు. ముఖ్యంగా ఈ సంవత్సరం వరుసగా వర్షాలు కురుస్తున్నందున పత్తిలో 8 నుండి 12 శాతం తేమ ఉండాలనే నిబంధనను ఎత్తివేయాలని కోరారు. పత్తి కొనుగోళ్లలో సమస్యలకు మార్కెటింగ్ సంచాలకురాలు శ్రీమతి లక్ష్మీబాయి మొక్క జొన్న కొనుగోలు లో వచ్చే సమస్యలకు శ్రీ విష్ణువర్ధన్ జనరల్ మేనేజర్ మార్కెటింగ్ మార్క్ ఫెడ్ వారు సమాధానాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వసంతరావు, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి జాన్ వెస్లీ, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు ఖలీల్, సమత, శరణ్య, సాయి ప్రసన్న వివిధ గ్రామాల నుండి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్‌లో పవర్‌గ్రిడ్ సైక్లోథాన్

- **విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్ 2025లో భాగంగా కార్యక్రమం**

**సికింద్రాబాద్, అక్టోబర్ 28 (సిద్దిపేట పవర్ ):**

పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, సదర్న్ రీజియన్-I ఆధ్వర్యంలో విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్2025 భాగంగా మంగళవారం నెక్లెస్ రోడ్‌లో సైక్లోథాన్ నిర్వహించారు. “విజిలెన్స్: అవర్ షేర్డ్ రెస్పాన్సిబిలిటీ” అనే థీమ్‌తో సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 28 నుంచి నవంబర్ 2 వరకు ఈ వారోత్సవం కొనసాగుతుంది. ఈ కార్యక్రమాన్ని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (సదర్న్ రీజియన్-I) డోమన్ యాదవ్ ప్రారంభించి మాట్లాడుతూ, “నైతికత ప్రతి ఒక్కరి బాధ్యత. జీవితం, పనిలో సమతుల్యత, క్రమశిక్షణ, టీమ్‌వర్క్ అవసరం. ఈ సైక్లోథాన్ నైతిక విలువల పట్ల మన కట్టుబాటుకు ప్రతీకగా నిలుస్తుంది” అన్నారు. ఈ సందర్భంగా సీనియర్ అధికారులు వెంకట ఎస్వీ (సీఫ్‌జీఎమ్F&A), ప్రవీణ్‌కుమార్ టీవీఎస్ (చీఫ్‌జీఎమ్AM), పీసీ రెడ్డి (జీఎమ్‌విజిలెన్స్) పాల్గొన్నారు. హెచ్క్యూ, సికింద్రాబాద్, హైదరాబాద్ ఎస్ఎస్ నుండి 100 మందికి పైగా ఉద్యోగులు పాల్గొని నైతిక విలువల పట్ల తమ నిబద్ధతను వ్యక్తం చేశారు.




## ప్రతి గుండెకు చికిత్స – ప్రతి జీవితానికి భరోసా

- **డా. ప్రమోద్ కుమార్ కుచ్చులకంటి 3000+ హృద్రోగుల విజయవంతమైన చికిత్సలు**
- **మెడికవర్ ఆసుపత్రుల హృదయ సంరక్షణలో కొత్త మైలురాయి**

**సికింద్రాబాద్, అక్టోబర్ 28 (సిద్దిపేట పవర్**

సికింద్రాబాద్‌లోని మెడికవర్ ఆసుపత్రి సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టు డా. ప్రమోద్ కుమార్ కుచ్చులకంటి మరో విశిష్ట మైలురాయిని నమోదు చేశారు. గత రెండు దశాబ్దాల్లో 20,000కుపైగా పీటీసీఏ (స్టెంట్) శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తి చేసిన ఆయన, వాటిలో 3,000 మందికి పైగా రోగులను క్రమపద్ధతిలో ఫాలోఅప్ చేసిన అరుదైన రికార్డును సృష్టించారు. ఈ ఫాలోఅప్ అధ్యయనం ప్రపంచ వ్యాప్తంగా ఒక్క వైద్యుడు నిర్వహించిన అతి పెద్ద రికార్డుల్లో ఒకటిగా గుర్తించబడింది. డా. ప్రమోద్ మాట్లాడుతూ...ప్రతి రోగి ఒక విశ్వాసం, ధైర్యం, ఆశ కథ. ఆధునిక సాంకేతికత, ప్రపంచస్థాయి క్యాథ్ ల్యాబ్‌లు, మరియు మెడికవర్ హృదయ వైద్య బృందం సహాయంతో, సమయోచితమైన, కరుణతో కూడిన చికిత్సను అందించడం మా లక్ష్యం,” అని తెలిపారు. మెడికవర్ హాస్పిటల్స్ చైర్మన్ డా.అనిల్ కృష్ణ మాట్లాడుతూ...డా. ప్రమోద్ ఫాలోఅప్ పద్ధతి, శాస్త్రీయ దృష్టి మరియు రోగి సంరక్షణలోని నిబద్ధత మెడికవర్ యొక్క మూల స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది,” అని పేర్కొన్నారు. హృదయ ఆరోగ్యం నిలబెట్టడంలో దీర్ఘకాల ఫాలోఅప్ మరియు నివారణాత్మక సంరక్షణ ఎంత ముఖ్యమో ఈ అధ్యయనం మరోసారి స్పష్టం చేసింది. అత్యాధునిక ఇమేజింగ్ సిస్టమ్స్, 24 గంటల హృదయ అత్యవసర సేవలు, నిపుణులైన కార్డియాలజీ బృందంతో మెడికవర్ ఆసుపత్రి ప్రజలకు విశ్వసనీయ హృదయ సంరక్షణ కేంద్రంగా నిలుస్తోంది. మెడికవర్ హాస్పిటల్స్ గురించి: భారతదేశంలోని 16 నగరాల్లో 24 ఆసుపత్రులతో విస్తరించిన మెడికవర్ గ్రూప్, క్లినికల్ ఎక్సలెన్స్, రోగి భద్రత, ఆధారిత వైద్య పద్ధతులపై దృష్టి సారించి ప్రపంచస్థాయి వైద్య సేవలను అందిస్తోంది.




## రైతులు దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

- **మండల తహసిల్దార్ నిర్మల పిఏసిఎస్ చైర్మన్ ఇంద్రసేన రెడ్డి**

**సిద్దిపేట పవర్ గజ్వెల్ ప్రతినిధి :**

జగదేవపూర్ దళారుల చేతిలో మోసపోకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు విక్రయించాలని పిఏసిఎస్ చైర్మన్ ఇంద్రసేన రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పిర్లపల్లి ఇటిక్యాల వట్టిపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని గ్రామస్తులతో కలిసి మండల తహసిల్దార్ నిర్మల పిఏసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని రైతులు కల్లాల వద్ద వడ్లను అరబెట్టుకుని అమ్ముకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వారి వెంట ఎంపిటిసి ల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షులు కిరణ్ గౌడ్ ఇటిక్యాల మాజీ సర్పంచ్ రవికాంటి చంద్రశేఖర్ గుప్తా పిఏసిఎస్ డైరెక్టర్ శ్రీను,గ్రామస్తులు కృష్ణారెడ్డి, రషీద్, కనకయ్య, రవి,స్వామిలింగం కిష్టయ్య, యాదగిరి మల్లేశం,మండల రెవెన్యూ అధికారీ ఫహద్ రాములు, తదితరులు పాల్గొన్నారు.



## తన్నీరు సత్యనారాయణ రావు సేవలు అజారామరం.

- **...రుస్తుం ప్రముఖ చిత్రకారులు, సిద్దిపేట.**

సిద్దిపేట శాసన సభ్యులు తన్నీరు హరీశ్ రావు మాజి మంత్రివర్యులగారి, తండ్రి గారు తన్నీరు సత్యనారాయణ రావు గారి మరణం తెలంగాణకు తీరని లోటు, తన్నీరు వంశానికి సేవలు మరువలేనివి లోటు తీర్చలేనిది, సత్యనారాయణ గారి ఆత్మకు శాంతి కలగాలని, చిత్రానికి నివాళులు శ్రద్ధాంజలి అర్పించారు. తన్నీరు హరిశ్ రావు గారికి కుటుంభ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ప్రముఖ చిత్రకారులు రుస్తుం, ఆర్ ఏ ఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం తదితరులు ఉన్నారు.




## తన్నీరు ను పరామర్శించిన ఉల్లెంగల

**తిమ్మాపూర్, అక్టోబర్ 28 (సిద్దిపేట పవర్)**

సిద్దిపేట శాసన సభ్యులు, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ పరమపదించిన సందర్భంగా బి.ఆర్.ఎస్. రాష్ట్ర నాయకులు ఉల్లెంగల ఏకానందం హైదరాబాద్ లోని వారి ఇంటికి పరామర్శించి, సత్యనారాయణ మృతదేహానికి నివాళులు అర్పించారు ..ఈ సందర్భంగా ఏకానందం మాట్లాడుతూ రాష్ట్రానికి గొప్ప నాయకుడిని అందించిన సత్యనారాయణ ఈరోజు నుండి మన మధ్యల లేకపోవడం బాధాకరమని చింతించాడు..ఈ సమయంలో హరీష్ రావు కి మనమందరం భరోసాగా నిలవాలని పార్టీ కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు..



## ఇష్టారాజ్యంగా సాగుతున్న ఇసుక రవాణా

**చేర్యాల, అక్టోబర్ 28 (సిద్దిపేట పవర్)**

చేర్యాల మండలం ఆకునూరు గ్రామ శివారులో ఉన్న పల్లె వాగు నుండి కాషగుడిసెలు గ్రామానికి చెందిన వ్యక్తులు ఇష్టానుసారంగా ఇసుకను రవాణా చేస్తున్నారు.. దానివలన ఆకునూరు గ్రామానికి చెందిన వ్యక్తుల వ్యవసాయ బావుల వద్దకు వెళ్లడానికి దారి లేకుండా పోతుంది అని వారు వాపోతున్నారు..అదే విదంగా ఆకునూరు గ్రామ రైతుల బావుల వద్ద బోర్లు కూడా పని చేయడం లేదు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు.. ఎవరికి నష్టం వాటిల్లకుండా ఇసుక రవాణా చేసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు..



